17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 11 మే 2024 | పేజీలు 12

రాప్తాడు ప్రజలు

ఈ సారి భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారు

# స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారు

### ఎన్నికల ప్రచారంలో పరిటాల కోడళ్లు జ్ఞాన, తేజశ్వి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

రాప్తాడు నియోజకవర్గ ప్రజలు ఓటు ఎవరికి వేయాలన్నది ఇప్పటికే ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చారని.. కచ్చితంగా టీడీపీని గెలిపించబోతున్నారని పరిటాల రవి కోడళ్లు పరిటాల జ్ఞాన, పరిటాల తేజశ్వి అన్నారు. శుక్రవారం వీరిద్దరూ నియోజకవర్గంలో అనంతపురం రూరల్ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పరిటాల రవి పెద్ద కోడలు పరిటాల జ్ఞాన అనంతపురం రూరల్ మండలం



పాపంపేట పంచాయతీలో ఉదయం ఆంజనేయ నగర్, రామన్న చౌదరి కాలనీల్లో... సాయంత్రం మన్నీల గ్రామంలో ప్రచారం

04

### సెక్టోరియల్, పోలీస్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**

**సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని, ఇందు కోసం సెక్టోరియల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు.**

## పోలింగ్ ప్రశాంతంగా

# నిర్వహించండి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

శుక్రవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో సాధారణ ఎన్నికలు – 2024లో భాగంగా సెక్టోరియల్, పోలీస్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ లకు ప్రీ పోల్ మరియు పోల్ డే యాక్టివిటీలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ల భాగస్వామ్యం ఎంత ఉంది అనేది అర్థం చేసుకోవాలన్నారు. పోలింగ్ వరకు రాబోయే మూడు రోజులు బాగా పనిచేయాలన్నారు. ప్రీ పోల్ మరియు పోల్ డే యాక్టివిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో మొదలు నుంచి చివరి వరకు పలు శిక్షణా కార్యక్రమాలను ఏఎల్ఎంటిలు ఇచ్చారని, అన్ని రకాల ప్రక్రియలపై వారికి

02 పేజీలో

### భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

- జగన్ ఎందుకు ఈ చట్టం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి..



## భూముల కబ్జా కోసమే

# ల్యాండ్ టైట్లింగ్ చట్టం

« ప్రజల భూముల రక్షణ కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించండి

« కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని ప్రజల భూములను కబ్జా చేయడానికి జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం తీసుకొచ్చారని, ఈ చట్టం చేయడానికి జగన్మోహన్ రెడ్డి ఎందుకు తొందర పడ్డాడు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రంలో కూడా ఈ చట్టం అమలు చేయడం లేదన్నారు. అని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2023 అక్టోబర్ 31 నుంచే అమల్లోకి ఈ చట్టం వచ్చినట్లు ప్రభుత్వం

03

# ఇదెక్కడి నిరంకుశం..

**కనీస వివరణ కోరకుండా సంజాయి అడగకుండా సస్పెన్షన్..**

**హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయని డీఈవో...**

**కరణం హరికృష్ణ సస్పెన్షన్ పై సర్వత్రా1 నిరసన...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఫోర్టో రాష్ట్ర చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కో చైర్మన్ కరణం హరికృష్ణ సస్పెన్షన్ పై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ మేధావి వర్గాల్లో సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏప్రిల్ 16న కరణం హరికృష్ణ జీతాలు ఎప్పుడు వస్తా యో తెలియదని.. యాప్ల భారం పెరిగిందని.. పిఎఫ్ రుణాలు రెండేళ్లయిన మంజూరు కాలేదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో.. ఆయన వివరణ కోరకుండానే సస్పెన్షన్ వేటు వేయడం పట్ల ఆయా వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్ని కల కోడ్ పార్టీలకు పార్టీ అభ్యర్థులకు ప్రచారకర్తలకు వర్తిస్తుంది. ఉద్యోగులు పార్టీలకు అనుకూలంగా మాట్లాడిన అంట కాగిన ఎన్నికల నియమావళి ముల్లంగించినట్టు అవుతుంది కానీ.. ఎన్నికల కోడ్ ఉంది కదా అని పౌర సమాజం నిద్రవస్థలో నిశ్శబ్దావస్థలో ఉండాలని ఎక్కడ చెప్పబడలేదని అంటున్నారు.

మిగతా 3లో

## ఓటమి భయంతో టిడిపి

# గుండాల దాడులు

### మీడియా సమావేశంలో బి.ఎస్ మక్బూల్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :**

కదిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రమంతా టిడిపి ఓటమి పాలు కావడం ఖాయమని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం చేపట్టబోతోందని తెలిసి నిరాశలో ఉన్న టీడీపీ నాయకులు రాష్ట్రం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, మహిళలు, నాయకుల పైన దాడి చేసి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ మాట్లాడుతూ కదిరి లో ఓటమి భయం పట్టు కున్న టిడిపి గుండాలు తలుపుల మండలంలో మా ప్రచార వాహనాన్ని ధ్వంసం చేశారని, అయినా కూడా

03

## తాడిపత్రికి జెసి ఫ్యామిలీ

# సేవచేస్తుంది

**రెండు తెలుగు రాష్ట్రాల్లో జేసీ అంటే అభిమానం**

**గ్రానైట్ పరిశ్రమను నిర్వీర్యం చేశారు : జేసి పవన్ రెడ్డి**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆంజనేయ స్వామి విగ్రహం, మెయిన్ బజార్, పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు రోడ్ షో నిర్వహిస్తూ దారి పొడువును ప్రజలకు అభివాదం చేస్తూ సైకిల్ గుర్తు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



మెయిన్ బజార్, పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ పట్టం కట్టాలని ప్రజలను కోరారు. జేసీ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల్లో జేసి అంటే అభిమానం ఆదరణ ఉందని ఇంతటి పేరు రావడానికి తాడిపత్రి ప్రజలే పెట్టిన బిక్ష అని జేసీ పవన్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి కి జెసి ఫ్యామిలీ ఎప్పటికీ సేవ చేస్తుందన్నారు. నాపరాతికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తాడిపత్రి ప్రాంతంలో నిర్వీర్యం చేసిన దౌర్భాగ్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నిదని జెసి పవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వందల నాపరాతి గ్రానైట్ పరిశ్రమలు ద్వారా తాడిపత్రి ప్రాంతానికి చెందిన అనేక మంది

మిగతా 4లో



## జేఎన్టీయూ బీటెక్ ఫలితాలు విడుదల..

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఇంజినీ రింగ్ కళాశాలలో ఏప్రెల్ – 2024లో నిర్వహించిన బి.టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్ పరీక్షలు 3వ తేదిన ముగిశాయని వాటి సంబంధించిన ఫలితాలను శుక్రవారం విడుదల చేశామని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్. వి. సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులు వారి పరీక్ష ఫలితాల కోసం కళాశాల అకాడిమిక్ సెక్షన్ ను సంప్రదించాలని ప్రినిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, డిప్యూటి కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్స్ డాక్టర్ డి. విష్ణు వర్ధన్, డాక్టర్ డి. లలిత కుమారి, హెచ్ఓడిలు డాక్టర్ కె. యఫ్. భారతి, డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ కళ్యాణి రాదా పాల్గొన్నారు.

## విరక్తి మఠం పీఠాధిపతి ఆశీర్వాదం తీసుకున్న అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం అమిలినేని క్యాంపు కార్యాలయంలో బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని విరక్తి మఠం పీఠధిపతి కల్యాణస్వామి, కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, వీర శైవ లింగాయతులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది. అనంతరం కల్యాణస్వామి సురేంద్ర బాబును ఆశీర్వాదం అందించారు.

## సమిష్టి కృషితో బాల్య వివాహాలు అరికడదాం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ పిడి డాక్టర్ బి.యన్ శ్రీదేవి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం కసాపురం నందు బాల్య వివాహాల నిషేధ చట్టం మరియు బాల్య వివాహాల నిలుపు దల రూల్స్ 2023 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 31, 39 గురించి బాల్యవివాహాలు, బాలలపై జరిగే లైంగిక దాడులు నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి మఠం మల్లికార్జున, ఆలయ పర్యవేక్షకులు పి వెంకటేశులు, కసాపురం దేవస్థాన అవుట్ పోస్ట్ పోలీస్ వెంకటేష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి వాల్మీకి రమాదేవి, కసాపురం గ్రామ అంగన్వాడి టీచర్లు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారీగా కర్నాటక మద్యం పట్టివేత

### ఒకరి అరెస్టు... 18 బాక్సుల కర్నాటక టెట్రా పాకెట్లు స్వాధీనం (1728 టెట్రా పాకెట్లు)



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** కర్నాటక రాష్ట్రం సింధనూరు నుండి జిల్లాలోని తాటిచెర్లకు అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యంను సెబ్ పోలీసులు శుక్రవారం మధ్యహ్నాం భారీగా పట్టుకున్నారు. వివరాలు... మంగళగిరి నుండీ విచ్చేసిన సెబ్ విభాగం డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య, జిల్లా సెబ్ విభాగం అదనపు ఎస్పీ జి.రామకృష్ణల ఆధ్వర్యంలో విడపనకల్లు ఇంటిగ్రేటేడ్ చెక్ పోస్టు వద్ద సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. కర్నాటక నుండీ జిల్లాలోకి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయసాగారు. ఆ సందర్భంగా బొలేరో వాహనంలో 18 బాక్సుల కర్నాటక టెట్రా పాకెట్లను అక్రమంగా తరలిస్తున్నట్లు తనిఖీలలో గుర్తించారు. కర్నాటక రాష్ట్రం సిందనూరులో కొనుగోలు చేసి అనంతపురం రూరల్ మండలం తాటిచెర్లకు అక్రమంగా తరలిస్తున్నట్లు తేలడంతో ఆ వాహన డ్రైవర్ ను అరెస్టు చేసి కర్నాటక మద్యంకు సంబంధించిన 18 బాక్సుల (1728 టెట్రా పాకెట్లు) టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.

## ఘనంగా 918వ జగజ్యోతి బసవేశ్వర జయంతి వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురము జిల్లా వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షులు ఎం. జి రాజు ఆధ్వర్యంలో జగజ్యోతి బసవేశ్వరుల 918వ సంవత్సర జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఇందిరా ప్రియదర్శిని హెూటల్ ఎదురుగా ఉన్న జగత్ జ్యోతి బసవేశ్వర విగ్రహానికి అధ్యక్షులు యం. జి. రాజు, ప్రధాన కార్యదర్శి గౌలి సతీష్ కుమార్, కోశాధికారి జి.మల్లికార్జున పూలమాలలు వేసి వేడుకల ను ప్రారంభించారు. అనంతరం పాతూరు లోని పేట బసవేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ బసవేశ్వరుల జయంతి మహెూత్సవ సందర్భంగా ఉదయం 7-00 గంటల నుంచి శ్రీ పేట బసవేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకము, ఆకుపూజ, విశేష పూజాలంకరణ, మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎం.జి రాజు మాట్లాడుతూ... సాధారణ ఎన్నికలు కోడ్ నిబంధనల వలస శ్రీ బసవేశ్వర జయంతిలో భాగమైన ఉరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం వీలు కాలేదని ఆయన పేర్కొన్నారు. పేట బసవేశ్వర స్వామి దేవాలయంలో వీరశైవ సమాజ సభ్యులు విశేష పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాంబశివ, బసవరాజు, ఉమా శంకరు, రవి,ప్రకాష్, ధనుంజయ్, జంగమ సమాజా అధ్యక్షులు మఠం తిప్పేస్వామి, చంద్రభూషణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## టిఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ సర్కిల్ నుంచి టిడిపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ని గెలిపించాలని ప్రచార కార్యక్రమంలో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి నగరంలో ప్రచారం చేయడం జరిగింది కచ్చితంగా నగరంలోని ప్రజలు టిడిపి కూటమి అభ్యర్థికి ఓటు వేసి దగ్గుబాటి ప్రసాద్ ని గెలిపించాలని రాబోయే కాలానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది అంటూ కచ్చితంగా యువతకు విద్యార్థులకు న్యాయం జరుగుతుంది అంటూ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనుంజయ నాయుడు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్ టిఎన్ఎస్ఎఫ్ తెలుగుత నాయకులు అబ్దుల్ ఓబుల్ రెడ్డి గౌతమ్ , కిషోర్, చక్రి నాయుడు,సాయి చరణ్ కుమార్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు రావాలంటే మంచి చేసిన సీఎం జగనన్నను గెలిపించండి

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం రామగిరి



మండలంలో మాదాపురం గ్రామపంచాయతీ లో ప్రజలకు పథకాలు ఇచ్చి మేలు చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా మాల ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ ఎం గంగాధరప్ప మాదాపురం గ్రామంలో ప్రజలతో కలిసి ఇంటింటికి వెళ్లి యువ నాయకులతో కలిసి వెళ్లి ఆప్యాయంగా పలకరించి మీకు ఇంటికి పింఛను, పథకాలు రావాలంటే వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని, ఎంపీ శాంతమ్మ మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరడమైనది అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి , ఎంపీ గోరంట్ల మాధవ , డాక్టర్ ఎం గంగాధరప్ప వైఎస్ఆర్సిపి మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## సమస్యాత్మక గ్రామమైన చోళసముద్రంలో ఫ్లాగ్ మార్చ్...

### ప్రశాంత ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం... సీఐ శివరాముడు

**కూడేరు, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు కూడేరు మండలంలోని సమస్యాత్మక గ్రామమైన చోళసముద్రం, జయపురం, కరుట్లపల్లి, కదరకుంట మరియు కూడేరు లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కూడేరు యు.పి.ఎస్ సి.ఐ శివరాముడు ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. అనంతరం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

అవగాహన ఉందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ సమర్థవంతమైన టీం ఉండాలని, నాణ్యమైన పని జరగాలన్నారు. పోలింగ్ కేంద్రంలో అధికారులు అంతా కలిసికట్టుగా ఉండాలన్నారు. సెక్టోరియల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు ఏ విషయనైనా పంచుకోవాలని, ప్రతి చోటా పని స్పష్టంగా జరగాలన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో కాంపౌండ్ వాల్ లేకపోతే వెనుకవైపు బ్యారికేడింగ్ చేయించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ పబ్లిక్ అడ్రస్ సిస్టం ఉండాలన్నారు. ఏ విషయానికి భయపడకుండా, ఒత్తిడి తీసుకోకుండా చిత్తశుద్ధితో స్వేచ్ఛగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, మీ అందరికీ తాము అండగా ఉంటామన్నారు. కేటాయించిన బాధ్యతలను 100 శాతం చేపట్టాలని, ఎలాంటి సంఘటనలు లేకుండా ప్రశాంతంగా, శాంతియుతంగా ఎన్నికలు జరిగాయని రిపోర్టు అందించేలా పనిచేయాలన్నారు. సెక్టోరియల్, పోలీస్ అధికారులు ఏ నిర్ణయమైనా వెంటనే తీసుకోవాలని, ప్రజాస్వామ్యానికి సేవ చేస్తున్నారని భావించి ఎన్నికల్లో అందరూ బాగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు సమయానికి వెంటనే రిపోర్టు అందించాలన్నారు. వారికి కేటాయించిన బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలని, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, నోడల్ అధికారులు రఘునాథరెడ్డి, బసవరాజు, సెక్టోరియల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన జనసేన టిడిపి జెండాలు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో జనసేన టిడిపి జెండాలు రేపరెపలాడాయి. జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డిలు టిడిపి జనసేన జెండాలను ఊపుతూ ప్రజలకు అభివాదం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటమి భయంతో టిడిపి గుండాల దాడులు

▸▸ మొదటి పేజీ తరువాయి

మా గెలుపును ఆపడం వాడి తరం కాదన్నారు. రాష్ట్రంలో వైఎస్సా ర్సీపి రెండోసారి అధికారం చేపట్టబో తుందని చెబుతున్న సర్వేలను చూసి ఓట మి భయంతో టిడిపి గుండాలు దాడులు చేస్తున్నారన్నారు. అధికారం లేకుంటేనే అరాచకం చేస్తున్న టిడిపి రౌడీలను గెలి పించి కోరి కష్టాలు తెచ్చుకోవద్దని ప్రజ లకు ఆయన సూచిం చారు. మహిళ అని కూడా చూడకుండా మాచర్ల ఎమ్మెల్యే సతీమణిపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అభి వృద్ధికి నాదే గ్యారెంటీ అంటున్న ప్రధాని మోడీ ప్రత్యేక హెూదాపై తిరుపతిలో ఇచ్చిన మాటకు గ్యారెంటీ ఎవ రో చెబితే బాగుండే దన్నారు. సంక్షేమ పాలనకి, రాక్షస పాల నకి తేడా తెలియని లోకేష్ బాబు ఏదేదో మాట్లాడుతున్నా డని విమర్శించారు.గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉండడమే కాకుండా నిరుపేదలకు 2 లక్షల 70 వేల కోట్ల రూపా యలను పంచిపెట్టిన సంక్షేమ పాలన మాదేనని గర్వంగా చెబుతామని తెలి పారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటామని ఈ నెల 13న జరిగే పోలింగ్ కార్యక్రమంలో ఏమా త్రం అలసత్వం వహిం చకుండా పోలిం గ్ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## భూముల కబ్జా కోసమే ల్యాండ్ టైట్లింగ్ చట్టం

▸▸ మొదటి పేజీ తరువాయి

జీవో నెంబర్ 512 ను తెచ్చిందని తెలిపారు. ఇందులో ఏపీ ల్యాండ్ అథారిటీ ఏర్పాటు చేసి అందులో చైర్పర్సన్ కమిషనర్ సభ్యులను నియమిస్తూ డిసెంబర్ 29న ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొ న్నారు. ఈ చట్టం భూపక్ష చట్టమని దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టాని కి ఇంకా మార్గద ర్శకాలు ఇవ్వకుండా నాటకాలు ఆడుతు న్నారని ఆరోపించారు. ల్యాండ్, సాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్ ఎర్రచందనం, రేషన్ బియ్యం తదితరాలను కొల్లగొట్టడం ద్వారా 8 లక్షల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి బినామీ కంపెనీ ఇండో సోల్ కంపెనీకి ఒక రామయ్యపట్నం పరిసరాల్లోని 8500 ఎకరాల రైతులు భూ ములను కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేశారని ఆరోపిం చారు. ఈ చట్టంలోని సెక్షన్-5 లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ నియామకం గురించి పేర్కొన్నారని, అయితే ఏ వ్యక్తి నైనా, ఇతర వ్యక్తునైనా టిఆర్ఓగా నియమించవచ్చని పేర్కొన్నారని తద్వారా జగన్ ముఠా వాళ్లకి నచ్చిన ఎంపిక చేయవచ్చని, ల్యాండ్ టైటిల్ రిజిస్టర్ లో అసలు యజమాని పేర్లకు బదులు వైకాపా వారు చెప్పినవారు పేర్లను రాయించుకొని భూ కబ్జాలకు పాల్ప డుతారని ఆరోపిం చారు. ప్రజలు మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైఎస్సార్సీపీ ప్రభు త్వాన్ని జగన్మోహన్ రెడ్డిని చిత్తుగా ఓడిం చాలని పిలుపుని చ్చారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అందుకు సైకిల్.. గ్లాసు.. కమలం.. గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తద్వారా టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని ఇప్పటికే చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వివరించారు.

## 250 మందికి అన్నదానం...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు అనురాధ టీచర్ నేతాజీ స్కూల్ 2వ రోడ్డు అనంతపురం, పుట్టినరోజు సందర్భంగా అలాగే ట్రస్టు సభ్యులు తుంకూర్ వాస్తవ్యులు వాణిశ్రీ బద్రీనాథ్ మనవరాలు, మనవడు శౌర్య వీరి పుట్టినరోజు సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు సహకారంతో అన్నదానం చేశామన్నారు. దాదాపు 250 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సోదామణి, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, సుబ్బారావు, జగన్నాథ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఇదెక్కడి నిరంకుశం..

▸▸ మొదటి పేజీ తరువాయి

కరణం హరికృష్ణ సస్పెన్షన్ వెనుక అనేక కుట్రలు దాగి ఉన్నాయని ఉద్యోగ, ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. ఏప్రిల్ 21వ తేదీన సదస్సు నిలువరచడమే ప్రధాన లక్ష్యంగా మరో కథనం వినిపిస్తోంది. సదస్సు నిర్వహణలో క్రియాశీలకంగా ఉన్న రాష్ట్ర కో చైర్మన్ కరణం హరికృష్ణ సస్పెండ్ చేస్తే ఉద్యోగ ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురై సదస్సుకు రాకుండా ఉంటారని పన్నిన కుట్రగా పలువురు అభివర్ణిస్తున్నారు. వైయస్సార్ విజయనగరం విశాఖపట్నం గుంటూరు ఎన్టీఆర్ తిరుపతి జిల్లాల్లో లేనిది ఒక అనంత జిల్లాలోనే డీఈఓ హరికృష్ణపై తీసుకున్న చర్య పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్రామిరెడ్డి పలు పత్రికల్లో వచ్చిన వార్తల క్లిప్పింగ్స్ను జతపరుస్తూ చర్యలు తీసుకోమని ప్రధాన ఎన్నికల కమిషన్ వారిని ఏప్రిల్ 16వ తేదీన కోరగా, ఎన్నికల కమిషన్ వారు అభిప్రాయం వెలిబుచ్చిన వారిపై పేపర్ క్లిప్ ల ఆధారంగా చర్యలు తీసుకొని నివేదిక పంపమని 9 జిల్లాల కలెక్టర్/జిల్లా ఎన్నిక అధికారులను ఆదేశించారు. ఎనిమిది జిల్లాల్లో నోటీసుల సర్వర్ చేసి, సంజాయిషీ కోరి, సంతృప్తి చెంది నివేదిక పంపి ఉన్నారు. ఇందులో వైఎస్ఆర్ జిల్లా ఉండటం, ఆర్ జె డి ఉండటం, ఆ జిల్లాలో ఎటువంటి చర్య తీసుకోకపోవడం గమనార్హం. ఒక్క అనంతపురం జిల్లాలోనే డీఈఓ గారు చేసిన సస్పెన్షన్ ల పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస వివరణ కోరుకుండా, సంజాయిషీ అడగకుండా ఆఘమేఘాల మీద సస్పెన్షన్.... ఇదెక్కడి చోద్యం అంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరసిస్తున్నారు.

### హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయని డీఈవో..

న్యాయం కోసం కారణం హరికృష్ణ హైకోర్టును ఆశ్రయించడంతో ఏప్రిల్ 29వ తేదీన హైకోర్టు డిఇఓ ఇచ్చిన సస్పెన్షన్ ఉత్తర్వులు కొట్టివేస్తూ సస్పెన్షన్ రద్దుచేసి విధులకు తీసుకోవాలని, జీతాలు చెల్లించాలని ఆదేశించింది. అయినా ఇంతవరకు స్పందన లేకపోవడం పట్ల పలువురు ఉద్యోగ ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ చర్యను కప్పిపుచ్చుకునేందుకు డిఈఓ కార్యాలయ సిబ్బంది వివిధ కారణాలు చెబుతోంది. సస్పెండ్ చేయడానికి అడ్డం రాని ఎన్నికల కోడ్ రద్దు చేయడానికి ఏ విధంగా అడ్డొస్తుందని ప్రశ్నలు పెట్టమవుతున్నాయి. కోర్టు ఉత్తర్వులను గౌరవించి ప్రజాస్వామిక వారి కరణం హరికృష్ణ సస్పెన్షన్ రద్దుచేసి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ఉద్యోగ ఉపాధ్యాయులు కోరుతున్నారు.

### మైనార్టీ సోదరులు మాకు మద్దతు ఇవ్వండి - అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని మసీదుకు తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, ఆయన తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి వెళ్లి మసీదులో మైనార్టీ సోదరులను కలసి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎల్లపుడు మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు.

**అద్దెకు భవనం కావలెను**

పామిడి లోని రిజిస్ట్రేషన్లు & స్టాంపుల శాఖ యొక్క సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పామిడి పరిసరాలలో |1800 చ|అ|| R.C.C% భవనం అద్దెకు కావలెను. ప్రస్తుత ప్రభుత్వ GO ప్రకారం అద్దె చెల్లించబడుతుంది.

- ఆసక్తిల వారు సంప్రదించండి -

**సబ్ రిజిస్ట్రార్, పామిడి, అనంతపురము జిల్లా**

సెల్ నంబర్ : 7093921711

**Format C-1**
**( For Candidate to Publish In News Papers, TV )**

Declaration about criminal cases

(As per the Judgment date 25th September 2018 of Hon'ble Supreme court in WP (Civil) No: 536 of 2011 ( Public Interest Foundation and others Vs. Union of India and another )

01.Name and address of the Candidate: **AKULA RAGHAVENDRA S/o AKULA SREERAMULU , #12-2-20,ASHOK NAGAR, ANANTHAPURAU DISTICT.**

02. Name of Political Party: **JAI BHARAT NATIONAL PARTY**

03. **Name of Election:Election to the Legislative Assembly of Andhra Pradesh - 2024**

04. **Name of Constituency: 153 of ANANTAPUR URBAN Assembly Constituency**

**I, AKULA RAGHAVENDRA, S/o. Late AKULA RAGHAVENDRA , aged 37 years, a candidate for the above mentioned elections, declare for Public information the details about my criminal antecedents**

**(A) Pending Criminal Cases**

| Sl.No. | Name of the Court | Case No. and Date | Status of Case | Section of Acts concerned and brief description of offence |
|---|---|---|---|---|
| 1 | 1ST Addl.JFCM Court Ananthapuramu. | CC NO.1120/2022 | Currently summons to accused are pending | U/S 188, 134, r/w 34 IPC |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**(B) Details about cases of conviction for criminal cases**

| | | | | |
|---|---|---|---|---|
| | Nill | Nill | Nill | Nill |

***In the case of election to council of states or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.**

**Sd/-AKULA RAGHAVENDRA**
**153 – ANANTHAPURAMU URBAN Assembly constituency**



## రాప్తాడు ప్రజలు స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారు

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఇటు చిన్న కోడలు తేజశ్వి పూలకుంట గ్రామంలో ప్రచారం చేశారు. వీరికి కాలనీల్లో, గ్రామాల్లో మంచి స్పందన కనిపించింది. ప్రతి ఇంటి వద్ద మహిళలు ఆప్యాయంగా పలుకరిస్తూ స్వాగతం పలికారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. కూటమి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో చేసిన పొరుపాటు మళ్లీ చేయమని ప్రజలు చెబుతున్నారన్నారు. ముఖ్యంగా పరిటాల సునీతమ్మ ఉంటేనే అభివృద్ధి సాధ్యమనే అభిప్రాయం వారిలో కనిపిస్తోందన్నారు.



## తాడిపత్రికి జెసి ఫ్యామిలీ సేవచేస్తుంది

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్మికుల జీవనాలు గడిపేవారని వారి పొట్ట కొట్టిన నీచ ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని మండిపడ్డారు. వారి అవగాహన లేని తత్వంతో గ్రానైట్ కార్మికులు రోడ్డున పడ్డారని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో కొన్ని వ్యాపార రంగాల యజమానులను కలవడం జరిగిందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పూర్తిగా వ్యాపారాలు దెబ్బతిన్నాయని వ్యాపారస్తులు మనోవేదన కు గురయ్యారు అన్నారు.కార్మికుల కడుపుకోత తో తాడిపత్రి ప్రాంతం బోసిపోయిందన్నారు. జెసి దివాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా, జేసీ ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా తాడిపత్రి పట్టణాన్ని భారతదేశంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దిన ఘనత జెసి కుటుంబాన్నిదని తెలిపారు. వారు చేసిన అభివృద్ధితో అనేక అవార్డులను దక్కించుకున్నారన్నారు. నేడు తాడిపత్రి మున్సిపాలిటీ చూస్తుంటే ఎక్కడ చూసినా చెత్త కుప్పలు డ్రైనేజీ పాడవడం మురికి నీరు రోడ్డుమీద పారడం, త్రాగునీరు కలుషితం అవ్వడం ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించలేకపోవడం వంటి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. తాడిపత్రి పట్టణాన్ని ఒక మూరు?ని చేతిలో పూర్తిగా బలయిందన్నారు. తాడిపత్రి పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున సంపదను సృష్టించి ఆర్థికంగా అభివృద్ధిలో నిలిపామన్నారు. కానీ నేడు ఆర్థిక అభివృద్ధి పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రి అభివృద్ధి సాధించాలంటే సౌమ్యుడు విద్యావంతుడు గుణవంతుడు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి జెసి అశ్మిత్ రెడ్డి సైకిల్ గుర్తును ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు జెసి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు తమ పరిధుల్లోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఈరోజు విజిట్ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి విఘాతం కల్గకుండా... ఓటర్లు అసౌకర్యానికి గురికాకుండా ఉండేలా ఏర్పాట్లను సరిచూశారు. పోలింగ్ కేంద్రాలలో కరెంటు, నీరు, బ్యారికేడింగ్, సిసికెమేరాలు, తదితర ఏర్పాట్లను మరియు పోలింగ్ కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అవాంఛనియ ఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు.

# పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యం

### స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు...

### పోలింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా...

### సమస్యలు వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలి...

**జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఈనెల 13 వ తేదీన జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు జరిగే అన్ని ప్రాంతాల్లోను ప్రశాంత వాతావరణం కల్పించాం అని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లకు 200 మీటర్ల పరిధిలోగా ఏ అభ్యర్థిని అనుమతించరాదు. అంతేకాకుండా ఒకే పోలింగు స్టేషన్ ప్రాంతంలో 2, 3 పోలింగు బూతులున్నప్పటికీ కూడా మొత్తం 200 మీటర్లు పరిధిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ నియమించిన అబ్జర్వర్లు కానీ ఇతర అధికారులు, పోలీసు అధికారులు మాత్రమే సెల్ ఫోన్లు ఉపయోగించడానికి 100 మీటర్ల పరిధి వరకు అనుమతి ఉంటుందని, సిఎపిఎఫ్ పోలీసులు నియమించబడిన ప్రదేశమందు ఒక సిఎపిఎఫ్ పోలీసు అధికారి పోలింగ్ బూత్ వాకిలి వద్ద లేదా స్టాటిక్ వద్ద ఉండి పోలింగ్ విధానాన్ని అబ్జర్వ్ చేసి విధులు చేయాలి. కంపెనీ కమాండర్స్ ఆ ఏరియా మొత్తం తిరిగి వారిలో చైతన్యాన్ని, నమ్మకాన్ని కల్గించే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర పోలీసు అధికారులు జనరల్ లా అండ్ ఆర్డర్ ఇష్యూస్ జరుగకుండా నిరోధించాలి. పోలింగు బూత్ లోపల, వెలుపల ఏమి జరుగకుండా వారిదే బాధ్యత అని ఒక్కో అభ్యర్థికి ఒక వాహనం, ఎన్నికల ఏజెంటు గానీ వర్కర్లు గానీ మొత్తం డ్రైవర్ సహా ఐదుగురి మాత్రమే ఆ వాహనంలో ప్రయాణించుటకు అనుమతి ఉంటుందన్నారు. ఓటర్లను తరలించడం చట్టరీత్యా నేరం.

జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన అనుమతి పత్రాలను ఆ వాహనం ముందు భాగంలో అతికించుకోవాలని, ఓటర్లను తరలించుటకు ఉచిత ప్రయాణ వసతులు కల్పించడం చట్టరీత్యా నేరం అన్నారు.

### అన్ని వాహనాలకు నిబంధనలు వర్తిస్తాయన్నారు.

అభ్యర్థులు తమ సొంత వాహనాలను తమ సొంత పనులకు మాత్రమే ఉపయోగించుకోవచ్చు. ఎన్నికల వ్యవహారాలకు ఆ వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించరాదని, అనుమతించబడిన సెక్యూరిటీ అధికారులు మాత్రమే 100 మీటర్ల పరిధిలోకి వచ్చుటకు అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ లొకేషన్ పరిసరాలలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్టులు అమల్లో ఉంటాయన్నారు. ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈనెల 11వతేదీ నుంచి 14 వ తేదీ వరకు 144 సెక్షన్ అమలు ఉంటుందని, చట్టవిరుద్ధమైన సమావేశాలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధం. ప్రజలు గుంపులు గుంపులుగా, ఐదుగురు కంటే ఎక్కువగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఓటు వేసిన అనంతరం ప్రజలు ఆయా పరిసరాలలో గుంపులుగా గుమికూడకుండా ఇళ్లకు వెళ్లాలని సూచించారు. ఓటరు కాని వారు పోలింగ్ రోజున ఆయా గ్రామాల్లో ఉండకూడదని ఆ నియోజకవర్గం కాని వారు ఆ నియోజకవర్గంలో ఉండకూడదన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల లోపు ఎలాంటి రాజకీయ ప్రచార కార్యక్రమాలు, టెంట్లు నిర్వహించరాదన్నారు. . గొడవలు, అల్లర్లకు దిగి కేసుల్లో ఇరుక్కోకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. చట్టాన్ని అతిక్రమించడం... చట్టాన్ని చేతుల్లో తీసుకోవడం నేరం.. పుకార్లు, వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నీళ్ల బాటిళ్లు, ఇంకు సీసాలు, బాల్ పెన్నులు, మొబైల్ ఫోన్లు, తదితర విలువైన వస్తువులేవి పోలింగ్ కేంద్రాలలోకి అనుమతి లేదని, పోలింగ్ జరిగే ప్రాంతాలలో సి.సి కెమేరాలు, బాడీ వార్న్ కెమేరాలతో నిఘా ఉంచామన్నారు.

### ఏదైనా సమస్య వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలి..

ఎన్నికల నిర్వహణకు ఆటంకపరిచినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠినచర్యలు తప్పవు. ప్రజలు ఆయుధాలు, తుపాకులు, పదునైన వెపన్లు, లాఠీలు, కర్రలు, రాళ్లు వంటివి వెంట తీసుకువెళ్లడం, ప్రదర్శించడం నిషేధం. పోలింగు రోజున అభ్యర్థితో పాటు ఇతరులెవరూ ఆయనకు అనుమతి కల్పించిన వాహనంలో ప్రయాణించరాదు... ఇదే తరహాలో ఛీప్ ఏజెంట్ తో పాటు ఇతరులెవరూ ప్రయాణించరాదు. పార్టీ క్యాడర్ వాహనంలో అనుమతించిన వారు మాత్రమే ఉండాలన్నారు. అభ్యర్థికి సెక్యూరిటీ కల్పించిన గన్ మేన్లు అభ్యర్థితో పాటు పోలింగు కేంద్రాల్లోకి వెళ్లడం నిషేధం. పోలింగు కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు మాత్రమే వెళ్లవచ్చు అని, ఈనెల 11 వ తేదీ సాయంత్రం 5 గంటల నుండీ 13 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ చేయిస్తున్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా, సాఫీగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా పోలీసుశాఖ విజ్ఞప్తి చేస్తోందని పేర్కొన్నారు.



# నా మెజార్టీ నీ గ్రామం నుంచే మొదలవుతుంది ప్రకాష్!!

### ఓటమి భయంతో ముగ్గురు అన్నదమ్ములకు మెంటల్ ఎక్కింది

- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- మీ అరాచకాన్ని అణిచి వేస్తాం.. పరిటాల శ్రీరామ్ హెచ్చరిక
- టీడీపీని గెలిపిస్తే.. రాప్తాడు రూపు రేఖలు మార్చేస్తాం.. పార్థసారథి

**చెన్నేకొత్తపల్లి: (మేజర్ న్యూస్) :**

ఎన్నికల్లో నా మెజార్టీ ఎమ్మెల్యే స్వగ్రామం తోపుదుర్తి గ్రామం నుంచే ప్రారంభమవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రం, చెన్నేకొత్తపల్లి మండలం ఎన్.ఎస్. గేట్, దామాజిపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాలలో పర్యటించారు. ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో జరిగిన ప్రచారంలో ఎంపీ అభ్యర్థి పార్థసారథి, చెన్నేకొత్తపల్లిలో జరిగిన ప్రచారంలో పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. అన్ని చోట్ల పరిటాల సునీత నిర్వహించిన రోడ్ షోకు అనూహ్య స్పందన కనిపించింది. భారీ గజమాలలతో స్వాగతం పలికారు. వేలాదిమంది జనం మధ్య పూల వర్షంలో రోడ్ షో సాగింది. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల దౌర్జన్యాల గురించి ఒక రేంజ్ లో ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే సోదరులకు ఓటమి భయంతో మెంటల్ ఎక్కి ప్రవర్తిస్తున్నారన్నారు. అందుకే జనం మధ్యకు వచ్చినా చిందులు తొక్కుతూ ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారన్నారు. తోపుదుర్తి గ్రామంలో రాజారెడ్డి అనుచరులు ఎస్సీ, బీసీలపై దాడులు చేశారని.. దీనికి కచ్చితంగా మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. జూన్ 4వ తేదీ తర్వాత ఎమ్మెల్యే సోదరుల మెంటల్ కూడా తగ్గిస్తామని ఘాటుగా స్పందించారు. మరోవైపు చెన్నేకొత్తపల్లి మండలంలో సాగించిన భూమాఫియా గురించి కూడా సునీత తీవ్రంగా స్పందించారు. ఇక్కడ వైసీపీ నాయకులు ఇళ్ల మీద పడి దాడులు చేస్తుంటే.. పోలీసులు వంత పాడారని.. వారు ఇప్పుడు బదిలీపై వెళ్లారన్నారు. కానీ ఎక్కడున్నా.. కచ్చితంగా వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనన్నారు. ప్రకాష్ రెడ్డికి బలం అంటున్న ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లిలోనే మా మెజార్టీ భారీగా ఉంటుందన్నారు.

### మీ అరాచకాల్ని కాలి కింద వేసి తొక్కేస్తాం.. పరిటాల శ్రీరామ్

రోడ్ షోలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రజల ఉత్సాహం చూస్తుంటే.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినట్టుందన్నారు. మీ ఉత్సాహం, ప్రభుత్వంపై ఉన్న కోపాన్ని 13వ తేది పోలింగ్ బూత్ లలో చూపించాలన్నారు. ఎమ్మెల్యే సోదరుల అరాచకాలకు అత్యంత బాధింపబడింది.. చెన్నేకొత్తపల్లి మండలమేనన్నారు. ఎమ్మెల్యే సోదరుడు రాజారెడ్డి చేసిన దౌర్జన్యాలు అన్నీ ఇన్నీ కావన్నారు. వీరి అరాచకాల్ని కాలి కింద వేసి తొక్కే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని.. టీడీపీ కార్యకర్తలంతా ఎక్కడా ఆవేశాలకు లోనుకాకుండా ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలన్నారు....

### టీడీపీని గెలిపించండి.. పార్థసారథి

ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో జరిగిన రోడ్ షోలలో ఎంపీ అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచకాలు, రాప్తాడు ప్రకాష్‌రెడ్డి అరాచకాలు ముగిశాయని, ఇక 13వ తేదీ మీరు ఓటు ద్వారానే వారికి బుద్ధి చెప్పాలన్నారు. ప్రకాష్ రెడ్డి ఏం అభివృద్ధి చేశారో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, మండల కన్వీనర్ ముత్యాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంకి అమరేంద్ర, ఈడిగ చెన్నకేశవ గౌడ్, ఉత్తర కుమార్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శివ, మరియు తెదేపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా

## – జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకుల రాఘవేంద్ర విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగర ప్రజలు ఆశీర్వాదాలు అందించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే... అభివృద్ధి ఏంటో, ఎలా చేయాలో అనంత నగరానికి చేసి చూపిస్తానని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకుల రాఘవేంద్ర తెలియజేశారు. శుక్రవారం నగరంలో ఆయన షాపులు, పలు డివిజన్లో పర్యటించి తన అభ్యర్థుత్వాన్ని బలపరిచి ఈ ఎన్నికల్లో టార్చ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంత నగర అభివృద్ధిపై తాను లోకల్ మేనిఫెస్టోను రూపొందించి బాండ్ పేపర్ పైన విడుదల చేశానని, నన్ను గెలిపిస్తే ఆ తర్వాత ఏ సమస్య అయినా నేను పరిష్కరించకపోతే ఆ బాండ్ పేపర్ తీసుకొచ్చి నిలదీయవచ్చునని ప్రజలకు రాఘవేంద్ర తెలియజేశారు. 20 సంవత్సరాల నుంచి విద్యార్థి సంఘం నాయకుడు గా విద్యార్థులకు, ప్రజలకు సేవలు అందించనన్నారు. మరింత మెరుగ్గా ప్రజలకు , విద్యార్థులకు, రైతులకు, ఉద్యోగులకు, కార్మికులకు సేవ చేయాలని ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని అందరు ఆశీర్వదించాలని ఆకుల రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలో డ్రైనేజీ సమస్య మంచినీటి సమస్య డంప్ యార్డ్ సమస్య ఆరు నెలల్లో పరిష్కరిస్తానని,కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో ఐటి, పరిశ్రమల ను తెచ్చి పారిశ్రామిక హబ్ గా అనంతపురంను మారుస్తానని ఆయన తెలిపారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా ప్రజా ప్రభుత్వ స్థాపన కు అనంత ప్రజలు సహకరించాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జనసేన టిడిపి బిజెపి కూటమి అనంతపురం అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి జయరాం రెడ్డి ప్రచా రం చేశారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు..



చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి స్కిల్ పోటీలకు కదరంపల్లి తిలక్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్కిల్ పోటీలలో అనంతపురం నగరంకు చెందిన కదరంపల్లి తిలక్ ఎంపికయ్యారు. మే 7, 8 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏపీ ఎస్ ఎస్ డి సి నిర్వహించిన రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీలలో అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ నైపుణ్యం లో తిలక్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి లో రాణించారు. ఈ నేపథ్యంలో మే 14 నుండి 19 వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి నైపుణ్యాల 2024 పోటీలలో తిలక్ ఆంధ్ర రాష్ట్రం నుండి పాల్గొననున్నారు.



ప్రస్తుతం తిలక్ కేఎల్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. రాష్ట్రస్థాయి స్కిల్ డెవలప్మెంట్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన తమ కుమారుడు తిలక్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికవటం సంతోషకరంగా ఉందని జాతీయస్థాయిలోనూ రాణించి దేశానికి ఉపయోగపడాలని తల్లిదండ్రులు గిరిజ కళ్యాణి శ్రీనాథ్ శాస్త్రి బంధుమిత్రులు ఆకాంక్షించారు.వరల్డ్ స్కిల్ 2024 లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం నా కల అని తిలక్ అన్నారు. రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీలలో ఎంపికవటం సంతోషకరంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో జాతీయస్థాయిలో రాణించి దేశం కోసం తనవంతు కృషి చేస్తానని తిలక్ తెలిపారు.

# వైద్య సిబ్బందికి ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 12న పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే వైద్య సిబ్బందికి ప్రథమ చికిత్స కిట్లను శుక్రవారం, ఎల్లనూరు మండలం తిమ్మంపల్లి ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ కీర్తన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్పి, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి ఎవరికైనా అస్వస్థతకు గురైతే వెంటనే వారికి వైద్య సహాయం అం దించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో హెల్త్ సూపర్వైజర్ విజయ లక్ష్మి, రాము, ఫార్మసిస్ట్ బాబురావు, ఎంత అసిస్టెంట్స్ భాస్కర్, ప్రతాప్ రెడ్డి, ఎంఎల్ హెచ్ పీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోగులకు సేవలను మరింత చేరువ చేయండి

## – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు – 70 వేల విలువచేసే పరికరాలు అందజేత

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలను మరింత చేరువ చేయాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సింగ్ స్టాఫ్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రూ. 70 వేల విలువ చేసే పరికరాలను అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు ఐదు స్ట్రెచ్చెర్లను, 9 వీల్ చైర్లు, రెండు బీపీ ఆపరేటర్స్, 10 స్టూల్స్ అందించారు. వీటిలో స్ట్రెచ్చేర్లను గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని, మంగమ్మ, రవి కిరణ్ లు అందజేశారు. రెండు బీపీ ఆపరేట ర్లను హెడ్ సిస్టర్ భానులత, 9 వీల్ చైర్ లలో నాలుగు వీల్ చైర్ ను ఆలంబన జనార్ధన్, 5 వీల్ చైర్ ను రవి కిరణ్, అరుణ బాయి, లత, విజయ, విజయమ్మలు అందజేశారు. 10 స్కల్స్ లను నాగమణి అందించారు. ఈ సందర్భంగా వారిని ఆసుపత్రి సూపర్ఇంటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి కి ప్రత్యేకంగా ఇలాంటి



దాతల సహకారం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో పాటుగా దాతల సహకారంతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడంలో ఎంతో తోడ్పాటు లభిస్తుందని ఆయన కొనియాడారు. ఆసుపత్రి అభివృద్ధిలో దాతల సహకారం ఎనలేనిదని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని సేవా కార్యక్రమంతో సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందిన ఇలాంటి వారిని ప్రతి ఒక్కరు అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. సేవా కార్యక్రమాలతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎమ్ఓ డాక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి

ఓబులదేవరచెరువు: మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పిస్తే మీ రుణం తీర్చుకోవడానికి పల్లె కుటుంబం సిద్ధం గా ఉందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియో జకవర్గ కూటిమి అభ్య ర్థిని పల్లె సింధూర రెడ్డి, భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి శుక్రవారం తంగేడు కుంట పంచా యతీలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ తెలుగుదేశాన్ని గెలిపిస్తే అందరికీ మేలు జరుగుతుందని, లేదంటే నష్టం జరుగు తుందని ఆమె పేర్కొ న్నారు. పెరిగిన నిత్య వసర వస్తువుల ధరలు తగ్గాలంటే, అలాగే ఈ రాష్ట్రం అన్ని రకాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆమె ఓటర్లను అభ్యర్థిం చారు. స్థానిక ఎమ్మె ల్యే, గడిచిన ఐదేళ్ల కాలంలో ఏమి అభి వృద్ధి చేయలేదని, గతంలో తన మామ పల్లె రఘునాథ్ రెడ్డి, చంద్రబాబు నాయుడు సహకారంతో అభివృద్ధి చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ



మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, నాయకులు లాయర్ రాజశేఖర్, చవట కిష్టయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సప్ప, నాగరాజు, శ్రీనివా సులు, అంజి, తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

# సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

## – వైసిపి నేత బత్తల వెంకటరమణ – పి.కొత్తపల్లి పంచాయతీలో వైఎస్ఆర్సీపీ ప్రచారం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు రూపకర్త ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి నీ మరోసారి ఆశీర్వ దించాలని జాతీయ బిసి ప్రధాన కార్యదర్శి బత్తల వెంకటరమణ అన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని పీ కొత్తపల్లి, పూల కుంటపల్లి, పోలేవాండ్ల పల్లి లో వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల మద్దతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ కురుకూరు నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీ బొంత మాధవీ లత, కొనపల్లి రమణా రెడ్డి , ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. పూల మాలలు వేసి, దృశ్యాలువులతో కప్పి ఘనంగా సన్మానిం చారు. ఇంటింటా కలియ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. బత్తల వెంకట రమణకు ఇంటింటా అపూర్వ స్వాగతం లభించింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించారనీ, అనేక సంక్షేమకార్యక్రమాలు ద్వారా ప్రజల గుండెల్లో చెరగని ముద్రవే సుకున్నారన్నారు. సచివా లయ వ్యవస్థను ప్రవేశపెట్టీ గాంధీజీ కళలు కన్న సామ్రాజ్య స్థాపనకు కృషి చేశారని, కుల మత పార్టీలా భేదాభిప్రా యాలు లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రిదన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ బొమ్మిరెడ్డి హరీ సుధాకర్ రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి, మదు,



సర్పంచ్ హైటెక్ రమణ, మాజీ సర్పంచ్లు మొండం రవికుమార్ రెడ్డి, బొమ్మిరెడ్డి నరసింహ రెడ్డి, రమణా రెడ్డి, గోపాల్ రెడ్డి, వీరా రెడ్డి, పోరెడ్డి వెంకట రెడ్డి, చెన్నా రెడ్డి, జయచం ద్రారెడ్డి, కుళాయి రెడ్డి., శివగెంగి రెడ్డి.వనం గంగిరెడ్డి, శ్రీకంఠ రెడ్డి. , సూరి, నాగముని, నాజూరుల్ల సౌకత్ అలీ,మన్సూ ర్ అలీ., కృష్ణమూర్తి, మహేశ్వర్ రెడ్డి, లోకేసర్ రెడ్డిదామోదర్ రెడ్డి,బాలు నాయక్., సోషల్ మీడియా ఉంట్లా యుగంధర్ రెడ్డి, కొన పల్లి పూజిత రెడ్డి, బొంత హరిరెడ్డి, రామంజినాయక్, తీరుపాల్ నాయక్, రమేష్ నాయక్, రామంజినేయులలు మంజునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి చేరిక

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో కదిరి రూరల్ కదిరి ముత్యాల చెరువు పంచాయితీ గొల్లోల చెరువుకి చెందిన సుమారు 20 వైసీపీ కుటుంబాలు వారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. కదిరి తెలుగు దేశం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ కండువాలు వారిని కందికుంట వెంకట ప్రసాద్ ఆహ్వానిం చారు. పార్టీ లో చేరిన వారు గ్రామ వాలంటరీ కార్తిక్ తో పాటు పి. నవీన్, పి.నరేంద్ర,పి. కార్తిక్, జి.నారాయణ,వి. దనుజయ్,బి. ఆంజ నేయులు, బి.నారాయ ణస్వామి, ఎల్.బాలు,



ఎల్.రవి ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,రమణ రెడ్డి, శ్రీనివాసులు కౌలే పల్లి రమేష్ బాబు, ఉతన్న, కృష్ణ, శిల్పం రమేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సున్నపు గుట్ట తండా చెందిన 10 కుటుంబాల వారు ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారిలో రవి నాయక్, చంద్రశేఖర్, మంజు, మల్లికార్జున, చరణ్, నాగరాజు, యశ్వంత్, రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయ కులు సోమ్లా నాయక్, బంగారు కృష్ణమూర్తి ,మునీంద్ర నాయక్, రమణ వినయ్ పాల్గొన్నారు.

**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : PARIMI SOMASEKHAR NAIDU, D.No.2/1100, RDT COLONY, PUTLUR ROAD, TADIPATRI-515411, Ananthapuramu District (A.P.)

Name of Political Party (Independent candidates should write "Independent" here): INDEPENDENT

Name of Election : Elections to ANDHRA PRADESH LEGISLATIVEASSEMBLY FROM 151-TADIPATRI

I, **PARIMI SOMASEKHAR NAIDU**a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Status of case(s) | Section(s) of Acts concerned and brief of offences(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1. | Not Applicable | (FIR) 405/2023 Tadipatri Town Police Station | U/s. 188,341,353 r/w 34 IPC 188: Disobedience to order duly promulgated by a public servant 341: Punishment for wrongful restraint 353: Assault or criminal force to deter a public servant from dischar ge of his duty 34: Acts done by several persons in further ance of common intention. | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | (FIR) Cr No.170/ 2023 Tadipatri Rural Police Station | U/s 420,448 r/w 34IPC 420:Cheating and dishonestly inducing delivery of property 448:Punishment for house trespass. 341:Punishment for wrongful restraint | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | (FIR) Cr No.378/ 2022 Tadipatri TownPolice Station | U/s. 147,148,307,506 r/w 149 IPC147: Punishment for rioting148: Rioting, armed with deadly weapons 307: Punishment for attempt to murder 506:Punishment for criminal intimidation 149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object | Not Applicable | Not Applicable |
| 4. | Not Applicable | (FIR) Cr No.306/ 2022 Tadipatri Town Police Station | U/s 143,341,188,353 r/w 149 IPC143: Punishment.341: : Punishment for wrongful restraint.188: Disobedience to order duly promulgated by public servant353: Assault or criminal force to deter public servant from discharge of his duty.149: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object. | Not Applicable | Not Applicable |
| 5. | SC No. 3/2022, SC/TCourt, Anantapuram Posted on. 26.06.2024 | (FIR) Cr No.322/2021 Tadipatri Rural Police Station | U/s.341,323,355,506 IPC and Sec 3(1)(r),(s) of SC/ST(POA) Amendment Act 2015341: Punishment for wrongful restraint 323: Punishment for voluntarily causing hurt. 355: Assault or criminal force with intent to dishonour person, otherwise than on grave provocation 506: Punishment for criminal intimidation3(1)(r)(s):Intentionally insults or intimidates with intent to humiliate a member of a Scheduled Caste or a Scheduled Tribe in any place within public view | Not Applicable | Not Applicable |
| 6. | Not Applicable | (FIR) Cr No.850/2020 TadipatriTown Police Station | U/s 147,148,506,307,427 r/w 149 IPC, 3(1)(r),3(1)(s),3(2)(v) of SC/ST POAAct147: Punishment for rioting148: Rioting, armed with deadly weapons506:Punishment for criminal intimidation307:Punishment for attempt to murder427: Mischief causing damage to the amount of fifty rupees149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object 3(1)(r): criminalizes the intentional humiliation of a member of a Scheduled Caste or Scheduled Tribe in public by someone who is not a member of either caste. 3(1)(s): punishes abusing a member of a Scheduled Caste or Tribe by their caste name in a public place | Not Applicable | Not Applicable |
| 7. | Not Applicable | (FIR) Cr No.849/2020 Tadipatri Town Police Station | U/s 147,148,506,307 r/w 149 IPC, 3(1)(r), 3(1)(s),3(2)(v) of SC/ST POAAct147: Punishment for rioting148: Rioting, armed with deadly weapons506:Punishment for criminal intimidation307:Punishment for attempt to murder149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object3(1)(r): criminalizes the intentional humiliation of a member of a Scheduled Caste or Scheduled Tribe in public by someone who is not a member of either caste. 3(1)(s):punishes abusing a member of a Scheduled Caste or Tribe by their caste name in a public place3(2)(v):increases the punishment for certain offenses under the Indian Penal Code (IPC). The purpose of clause (v) is to punish people who commit offenses against members of Scheduled Castes or Scheduled Tribes | Not Applicable | Not Applicable |
| 8. | Not Applicable | (FIR) Cr No.848/2020 Tadipatri Town Police Station | U/s.153-A r/w 34IPC153-A: Promoting enmity between different groups on grounds of religion, race, place of birth, residence. language, etc., and doing acts prejudicial to maintenance of harmony.34: Acts done by several persons in furtherance of common intention. | Not Applicable | Not Applicable |
| 9. | Not Applicable | (FIR)Cr No.719/ 2020 Tadipatri Town Police Station | U/s 188 IPC188: Disobedience to order duly promulgated by public servant | Not Applicable | Not Applicable |

Signature of Candidate

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note: (i) Details should be given separately for each in separate rows.

(ii) The matter in newspapers should be in font size of atleast 12.

**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : L.PEDDI REDDY, D.No.1/53, Peddayakkaluru, Peddapappur Mandalam,TADIPATRI-515411, Ananthapuramu District (A.P.)

Name of Political Party (Independent candidates should write "Independent" here) **INDEPENDENT**

Name of Election : Elections to ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY FROM 151-TADIPATRI

**I L. PEDDI REDDY** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | **Name of Court** | **Status of case(s)** | **Section(s) of Acts concerned and brief of offences(s)** | **Name of Court & date(s) of order(s)** | **Description of offence(s) & punishment imposed** |
| 1. | Not Applicable | (FIR) Cr No.25/2023 Peddapappur Police Station | U/s.120-b,153-A,505, r/w 34 IPC120-b: Punish ment of criminal conspiracy153-A: Promoting enmity between different groups on grounds of religion, race, place of birth, resi dence. language, etc., and doing acts prejudicial to maintenance of harmony. Offence committed in place of worship, etc505: Statements conducing to public mischief. Statements creating or promoting enmity, hatred or ill-will between classes. Offence under sub-section (2) committed in place of worship, etc. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | (FIR) Cr No.265/2020 PeddaPappuru Police Station | U/s. 188 IPC & 7(A) r/w 8(E)188:Disobedience to order duly promulgated by public servant.7(A): that a public servant can be punished for accepting or attempting to obtain an undue advantage from any person to perform or cause the performance of a public duty improperly or dishonestly8(E): the person to whom an undue advantage is given or promised to be given is the same person as the person who is to perform, or has performed, the public duty concerned | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | (FIR) Cr No.175/2020 PeddaPappuru Police Station | U/s. 188 IPC & 7(A) r/w 8(E) 188:Disobedience to order duly promulgated by public servant. 7(A): that a public servant can be punished for accepting or attempting to obtain an undue advantage from any person to perform or cause the performance of a public duty improperly or dishonestly 8(E): the person to whom an undue advantage is given or promised to be given is the same person as the person who is to perform, or has performed, the public duty concerned | Not Applicable | Not Applicable |
| 4. | Not Applicable | (FIR)Cr No.211/ 2018Tadipatri Rural Police Station | U/s 147,148,324,354,307,427,109 r/w 149 IPC147: Punishment for rioting.148:Rioting, armed with deadly weapon.324:Voluntarily causing hurt by dangerous weapons or means. 354:Assault of criminal force to woman with intent to outrage her modesty. 307:Attempt to murder.427:Mischief causing damage to the amount of fifty rupees.109:Punishment of a abetment if the act abetted is committed in consequence and when no express provision is made for its punishment.149: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object. | Not Applicable | Not Applicable |
| 5. | Not Applicable | (FIR)Cr No.210/ 2018Tadipatri Rural Police Station | U/s 147,148,324,307,109 r/w 149 IPC147: Punishment for rioting.148: Rioting, armed with deadly weapon.324: Voluntarily causing hurt by dangerous weapons or means307: Attempt to murder.109: Punishment of a abetment if the act abetted is committed in consequence and when no express provision is made for its punishment.149: Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object. | Not Applicable | Not Applicable |
| 6. | Not Applicable | (FIR)Cr No.209/ 2018Tadipatri Rural Police Station | U/s 147,148,324,326,307,109 r/w 149 IPC147: Punishment for rioting.148:Rioting, armed with deadly weapon.324:Voluntarily causing hurt by dangerous weapons or means326: Voluntarily causing grievous hurt by dangerous weapons or means.109: Punishment of a abetment if the act abetted is committed in consequence and when no express provision is made for its punishment.149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object. | Not Applicable | Not Applicable |

Signature of Candidate

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Note:** (i) Details should be given separately for each in separate rows.

(ii) The matter in newspapers should be in font size of atleast 12.

# బుక్కపట్నంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట రోడ్ షో

**– చంద్రబాబు వద్దు జగనన్న ముద్దు**

**– ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో తేరు కూడలి నందు శుక్రవారం సాయంత్రం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రోడ్డు షో నిర్వహించారు రోడ్షోలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బుక్కపట్నం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వివరించారు. వైసీపీ శ్రేణులు ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి గజమాలతో సత్కరించి పోలవరం కురిపించాయి. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కుల మతప్రాంత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించి సుపరిపాలన అందిస్తున్న జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని ఏ ఒక్క శక్తి అడ్డుకోలేదన్నారు. అఖండ మెజారిటీతో జూన్ 10వ తేదీ లోపు సీఎం జగన్ రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారని చెప్పారు. అక్క చెల్లెమ్మలు సీఎం జగన్ కు బ్రహ్మారథం పట్టబోతున్నట్లు చెప్పారు. ముదిగుబ్బ నుండి బుక్కపట్నం వరకు నేషనల్ హైవే, ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకొని గ్రామ పంచాయతీ రోడ్డు అభివృద్ధి చేశామన్నారు, 193 చెరువులకు నీళ్ళు బృహత్వారమైన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు అనంతరం బుక్కపట్నం మండలంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గా గెలిచిన వెంటనే మూడువేల ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు, ప్రతి పంచాయతీకి 50 లక్షల నుండి మూడు కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం మండల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ని తీసుకొచ్చి మీ అందరి రుణం తీర్చుకుంటానని రోడ్ షోలో తెలియజేశారు బుక్కపట్నం మండలాన్ని సస్యశ్యామలంగా రూపొందించడంలో బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు అనంతరం జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ ప్రతి ఒక్కరూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకొని మరొకసారి ముఖ్య మంత్రి చేద్దామని తెలియజేశారు. జగనన్న గెలవాలి సీఎం కావాలి పార్లమెంటు వైఎస్సార్సీపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బోయ ఆడబిడ్డ ఆయన నాకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని మీ బిడ్డగా అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు అనంతరం బోయ శాంతమ్మ మాట్లాడుతూ ఎంపీ నిధుల ద్వారా అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని తాగునీరు సాగునీరు ఫ్యాక్టరీలు రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు 28 సంవత్సరాల తర్వాత పార్లమెంట్ అభ్యర్థునికి బోయ జాతిని గుర్తించిన వ్యక్తి జగనన్న అని కొనియాడారు మే 13 జరుగు ఎలక్షన్లో అఖండ మెజారిటీతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి పుట్టపర్తి నియోజక వర్గంలో శ్రీధర్ రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మని గెలిపించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి ,ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జెడ్పిటిసి గోవర్ధన్ రెడ్డి ,సర్పంచ్ నాగలక్ష్మి, ఎంపీటీసీలు సర్పంచులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలు,కాలనీల్లో జిల్లా పోలీసులు

**– కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పిస్తున్న ఆయా పోలీసులు**

**– ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని విజ్ఞప్తి చేసిన పోలీసులు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో జిల్లాలోని పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సమస్యాత్మక గ్రామాలు/ కాలనీల బాట పడ్డారు. పోలింగ్ కు మరో రెండు రోజులు వ్యవధి ఉండడంతో సమస్యాత్మక గ్రామాల్లో, కాలనీలలో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవాలో ఆ దిశగా నిమగ్నమయ్యారు. కేంద్ర సాయుధ బలగాల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలు, ఆయా కాలనీలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించారు. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం నిర్భయంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామసభలు నిర్వహించి ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని ప్రజల్ని కోరారు. అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని ఎన్నికల నియమ నిబంధనలను అందరూ తప్పకుండా పాటించాలని తెలియజేశారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించి కేసుల్లో ఇరుక్కుపోవద్దని సూచించారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను ముఖ్యమంత్రి చేద్దాం

**– వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల రెడ్డి**



పుట్టపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో మనమంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని శుక్రవారం వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈనెల 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని తెలియపరిచారు వైఎస్ఆర్సిపి అధికారం ఉన్న గత ఐదు సంవత్సరంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని కొనియాడారు సంక్షేమల పేరుతో అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు చదువులకు ఎన్నో రకాలుగా సంక్షేమ పథకాలు అందజేసిన మనసున్న మహారాజు జగన్మోహన్ రెడ్డి ని మరోసారి గెలిపించి అఖండ మెజారిటీ ఇవ్వాలని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని పుట్టపర్తి నియోజకవర్గంలో శ్రీధర్‌ను గెలిపించాలని తెలియజేశారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పట్టపగలు చోరీ

**రెండు ఆటోలోని బ్యాటరీలు స్టెప్నీ ని ఎత్తుకెళ్లిన దుండగులు**

**రోజురోజుకు పెరుగుతున్న దొంగతనాలు పట్టించుకోని వైనం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పట్టపగలు చోరీ జరిగింది. ఆసుపత్రి ప్రాంగణంలో పెట్టిన రెండు ఆటోలలోని బ్యాటరీలు స్టెప్నీను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రామదాసు గణేష్ ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రామదాసు ఆటోకు సంబంధించిన బ్యాటరీని గణేష్ కు సంబంధించిన బ్యాటరీ మరియు స్టెప్నీని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలు ఆసుపత్రిలో ఇలా దొంగతనాలు జరుగుతున్న కనీసం పట్టపట్టించుకునే లేరంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో వరుస దొంగతనాలు జరుగుతున్న కనీసం పట్టించుకునే నాథుడే లేడు అని వాపోతున్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం



## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎస్పీ

అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెంకట నారాయణపల్లి, తుమ్మల, చినగాగానిపల్లి వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులతో పాటు, చెక్ పోస్టు లను సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు మరో మూడు రోజుల్లో జరగనున్నడంతో కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సమసాత్మక పోలింగ్ బూతులు వద్ద పోలీసులు ఇప్పటి నుంచే తమ ఆధీనంలోకి తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సై మక్బూల్ బాషా, పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ఈనెల 13న జరిగే సఅసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబం ధించి స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన ఎన్ని కల పోలింగ్ కేంద్రా లను శుక్రవారం సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పరిశీలిం చారు. ఓటర్లకు ఎలాం టి సమస్యలు తలెత్త కుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబం ధిత అధికారులతో చర్చించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు వ్యవస్థ గట్టి నిఘా ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ విధిస్తున్నట్లు చెప్పారు. ప్రశాంతంగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎలాంటి సంఘటనలు తలెత్త కుండా ముందస్తుగా గట్టి చర్యలు తీసుకు న్నట్టు ఎస్పీ పేర్కొ న్నారు. ఈయన వెంట స్థానిక సీఐ రాజేంద్ర నాథ్ యాదవ్, ఎస్సై వంశీకృష్ణ, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల అధికారులు ఉన్నారు.



## అనంతపురం నగరంలోని సమస్యాత్మక కాలనీల్లో ఫ్లాగ్ మార్చ్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం నగరంలోని పలు సమస్యాత్మక కాలనీలలో పోలీసులు వేర్వేరుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. 1, 2, 3, 4 పోలీసు స్టేషన్ల సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతి కుమార్, ధరణీ కిశోర్, ప్రతాప్ రెడ్డిల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగించారు. ఒన్ టౌన్ పరిధిలోని బిందెలకాలనీ, వినాయకనగర్, భాగ్యనగర్, నారాయణరెడ్డి కాలనీ, ఆరవేటినగర్, గుత్తిరోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ ... టూటౌన్ పరిధిలోని హమాలీ కాలనీ, హౌసింగ్ బోర్డు, జీసస్ నగర్ ... త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్, రామచంద్రనగర్, ఎర్రనేల కొట్టాల... నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎ.నారాయణపురం, జనశక్తినగర్ లలో కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించారు. అనంతరం... ఆయా కాలనీలలో సి.ఐ ల ఆధ్వర్యంలో పోలీసులు సమావేశమయ్యారు. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు.

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

## బిఎస్ మక్బుల్ గెలుపుకై ప్రచారం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :**
కదిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ గెలుపు కోసం రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ ధనుంజయ వైసిపి సీనియర్ నాయకులు ఎంఎస్ అల్లా బక్షు ఇతర నాయకులు ప్రచారం నిర్వహిం చారు. కదిరి రూరల్ మండలం, గాండ్లపెంట నల్లచెరువు మండ లాల లోని పలు గ్రామాలలో పర్యటించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పిఎస్ మగుల్ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బిఎస్ మార్బుల్ అహ్మద్ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చడం జరిగింది. ఈ సందర్భంగా అని ఓటర్లకు బ్యాలెట్ నమోన్న పత్రాలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫె స్టోను వివరిస్తూ ప్రజల కు మరింత లబ్ధి చేకూర్చుడానికి పథకాలను మరింతగా విస్తరించారని తెలిపారు. టిడిపి వారు చెప్పే మాయమాటలకు మోసపోకుండా వైసీపీని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ మరియు రిటర్నింగ్ ఆఫీసర్, 149 ఎ/సి ఉరవకొండ వారి ఆదేశాల మేరకు సాధారణ ఎన్నికలు -2024 నిర్వహణలో భాగంగా బెలుగుప్ప మండలంలోని శీర్పి, కోనాపురం, హానిమిరెడ్డి పల్లి, కాలువ పల్లి, కోనం పల్లి, జీడి పల్లి గ్రామ పంచాయతీలలోని పొలింగ్ కేంద్రాలను ( 209, 209 ఎ, 211, 222, 220, 221, 215, 199 ) పొలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ సరఫరా, మరుగు దొడ్లలో నీటి వసతి, త్రాగు నీరు, ర్యాంపు తదితర సౌకర్యాలను సంబంధింత బియల్ఓల ద్వారా వివరములు అడిగి తెలుసుకొని వాటిని ఎంపీడీవో పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో / యంసిసి అధికారి సుబ్బ రాజు, పోలీస్ కానిస్టేబుల్ రామాంజనేయులు, వీడియో గ్రాఫర్ సత్యనారాయణ, విద్యుత్ పంచాయతి సెక్రటరీ శ్రీరాములు, రామమూర్తి, ప్రవీణ్ కుమార్ బియల్ఓలు శ్రీధర్, సుదర్శన్, తదితరులు పాల్గొనడం జరిగినది.

# వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమిదే అధికారం

### జనసేన సీనియర్ నాయకుడు కొట్టి అశ్వర్థ కుమార్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల వైసీపీ పాల నలో ప్రజలు అన్ని విధాల విసిగిపోయా రని ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎన్డీఏ కూటమి నే గెలిపిం చడానికి ప్రజల సిద్ధం గా ఉన్నారని జనసేన సీనియర్ నాయకులు కొట్టి అశ్వర్థకుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొక్కంటి క్రాస్, నల్లగుట్లపల్లిలో శుక్రవారం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి గడపకు వెళ్లి వివరిస్తూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కందికుంట వెంకటప్ర సాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గత టిడిపి ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి మినహా ఐదేళ్ల ఇలాంటి పను లు చేపట్టలేదని ప్రజ లు తమ దృష్టికి తెచ్చినట్లు వారు తెలిపారు టిడిపి విడు దల చేసిన మేనిఫెస్టో లో ముఖ్యంగా మహిళా సంక్షేమ ఆర్థిక అభివృద్ధి పెద్దపీట వేసినట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వ అన్న అధికారంలోకి తెస్తాయని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందు, జనసేన సీనియర్ నాయకులు కొట్టి అశ్వర్థ కుమార్, జిల్లా టిడిపి బీసీ ఉపా ధ్యక్షులు సోంపాల నాగభూషణ, క్లస్టర్ ఇంచార్జి పీజీ మల్లికార్జున, బుగిడె చంద్ర, మల్లెపూల రవి, జనసేన కన్వీనర్ కె వి రమణ, రజక సంఘం అధ్యక్షులు మీరాశి వేమనారాయణ, పూజారి కిష్టన్న , పెద్ద రెడ్డప్ప, వాల్మీకి చంద్ర, వేణుగోపాల్ నాయుడు, పలవర శ్రీకాంత్, జనసేన రెడ్డి రాయల్ యువ సైన్యం కొట్టి అనిల్ కుమార్, శంకర్ నాథ్, భాస్కర్ , కొట్టి కిషోర్, మస్తాన్, మహబూబ్ బాషా, యువత నాయకులు కిషోర్ కుమార్ గౌడ్, అఖిల్ కుమార్, నాగార్జున, తిమ్మ రాజు, కొట్టి రమేష్ కొట్టి రామ్మోహన, ఆనంద్,వెంకటరెడ్డి, బిజెపి బాలాజీ,కొట్టి నాగభూషణం, కుల్ల యప్ప, లక్ష్మన్న, అన్న మయ్య, శ్రీనివాసులు, వెంకటేశు, రమణ, గంగులప్ప, నరసింహులు, మహే ష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకు స్వస్తి పలకండి

### కదిరి ఎమ్మెల్యేగా కందికుంటను గెలిపించండి

### టిడిపి నాయకుల ప్రచార కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:**
ప్రస్తుత వైకాపా పాలన లో ప్రజలు విసిగిపో యారని, మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, రాష్ట్ర ప్రజలు చంద్ర బాబు నాయుడుకి అధికారమిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దని, అలాగే కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ను గెలిపిస్తే నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కురు మామిడి పంచాయ తీలోని పాయకట్టు ప్రచార మేకల తండా, రెక్కమాను, గు ట్టకిం దపల్లి, కురుమామిడి గ్రామాలలో సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అప్పిరెడ్డి వెంకటరామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, జనసేన నాయకురాలు సత్యవతి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వైకాపా పాలన ఎప్పుడు పోతుందా అని ఎదురు చూస్తు న్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్ని రంగాల వారు అభివృద్ధి చెందుతారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా అందరికీ లబ్ధి చేకూ రుతుందని మే 13న జరిగే ఎన్నికల్లో కూటిమి అభ్యర్థిని కందికుంట వెంకట ప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు నరసింహులు, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, చిరంజీవి, రెక్క మాను లోకేష్, కృష్ణా నాయక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## అగ్గిపెట్టెకు ఓటేస్తే ఇంటింటికి జ్యోతిలా వెలుగునిస్తా

### - స్వామి పరిపూర్ణానంద

**హిందూపురం మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం నాడు స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి పరిపూర్ణానంద భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం ప్రజలు తన ఎన్నికల గుర్తు అగ్గిపెట్టి ఓటు వేసి గెలిపిస్తే ఇంటింటికి జ్యోతిలా వెలుగునిస్తానని, హిందూపురంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తానని, యువతకు ఉద్యోగ అవకాశాలను మెండుగా కల్పిస్తానన్నారు. ఈనెల 13న ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని అగ్గిపెట్ట గుర్తుకే ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. . హిందూపురంలో ఉన్న ముస్లింలైన క్రిస్టియన్ అయినా హిందువైనా అందరినీ అభివృద్ధి చేయడమే నా బాధ్యత అన్నారు. నాకు కుటుంబం లేదు, బంధాలు, బంధుత్వాలు ఎప్పుడో వదులుకున్నాను మీకోసమే, ప్రజాసేవ కోసమే దృఢ సంకల్పంతో హిందూపురంలోనే ఉంటానన్నారు. ఈ సమావేశంలో వేలాదిమంది కషాయం జెండా లతో హిందూపురం దద్దరిల్లింది.

## బ్యాలెట్ నమూనాపై ఓటర్లకు అవగాహన

**తనకల్లు , మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు చాకివేలు శిరీష, తోట సరోజ మ్మ ఆధ్వర్యంలో ఓటర్లకు బ్యాలెట్ నమూన పై అవగా హన కల్పించారు. కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కంది కుంట వెంకటప్రసాద్ పోటీ చేస్తున్నారని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరు తూ ప్రచారం నిర్వహిం చారు. తొలుత ఎస్సీ కాలనీలో ప్రచారం ప్రారంభించి మండల కేంద్రంలోని అన్ని విధులు ప్రచారం నిర్వ హించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసిన అనంతరం మండల కేంద్రంలోని దేవాలయాల వద్ద కొబ్బరికాయలు



కొట్టారు. ప్రజా నాయ కుడు, పేదలపాలిట పెన్నిధి ఎమ్మెల్యే పార్టీ కందికుంట ఎన్నికల విజయం సాధించాలని దేవుడిని మొక్కుకొ న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూని ట్ ఇంచార్జ్ మహబూ బ్ బాషా, ఉపాధ్యక్షు డు చిన్న కుల్లాయప్ప, దస్తగిరి, ప్రసాద్, చంద్ర ప్ప, రమణ, బోడెన్న, డప్పు రమణ, మహి ళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్మదా నది పుష్కరాలలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 1609 మంది ఆత్మ బంధువులకు పిండప్రదానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితులలో మానవత్వం పూర్తిగా మాయమై పక్కవాన్ని కూడా పట్టించుకోని పరిస్థితులలో మానవ సంబంధాలు అన్ని మనీ సంబందాలు గా మారుతున్న సమయంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పవిత్ర నర్మదా నది పుష్కరాలలో ఓంకారేశ్వర్ లో గోముఖి ఘాట్ వద్ద దాదాపు 1609 మందికి పిండ ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. వివరాల్లోకి వెళ్ళితే వివిధ సందర్భంగాలలో మృతి చెందిన ఆత్మ బందువులు అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో అన్ని తామై వారి వారి సంప్రదాయాలను అనుసరించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పూడ్చడంలేదా కాల్చడం సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు. అంతటితో ఆగ కుండ వారందరికీ ఉత్తమ గతులు కలగాలని అకాల మరణం చెందినా వారి ఆత్మలకు శాంతి కలగాలని పవిత్ర నర్మదా నది పుష్కరాలలో నర్మదా నది వద్ద 1609 మందికి వారి వారి పేరులతో పిండ ప్రదానం,. ఆకాల మరణం పొందిన వీరందరికీ కైవల్యం ప్రసాదించాలని నారాయనబలి హెూమం, అత్యేష్టి హెూమం, తిల తర్పణలు, గోదానం, భూదానం, సువర్ణ దానం, తదితర దానాల కార్యక్రమాలను సాంప్రదాయ పద్దతిలో విశాఖ పట్నం కు చెందినా ప్రముఖ పురోహితుడు రామశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహిచమని అనంతరం బ్రహ్మనులకు వివిధ రకాల దానాలను అందించి అన్నప్రసాద వితరణ చేసామని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు.

## ఎస్సీలకు అన్యాయం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేసి అన్యాయం చేసిన వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ఎన్డి ఏ కూటమికి గెలిపించుకుందామని ఎమ్మార్పీఎస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బీసీఆర్ దాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన అనంతపురం రూరల్ మండలం ధర్మ బిక్షం కాలనీ, ఎన్ ఆర్ కాలనీ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇండియా కూటమికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలకు 32 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య దీవెన పథకాన్ని జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంగా మార్చారన్నారు.దళితులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయి అన్నారు. ఎస్సీ వర్గీకరణ హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటానికి ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అనంత నగరం అభివృద్ధి

**– బిజెపి మైనార్టీ మోర్చా మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఫయాజుద్దీన్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అనంతపురం నగరాన్ని అభివృద్ధి ఏమాత్రం చేయలేదని బిజెపి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రోడ్లు, బ్రిడ్జి నిర్మాణాలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని, ముస్లిం మైనార్టీలకు మాయ మాటలు చెప్పి టోపీలు పెట్టి ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మోసం చేశారని బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఫయాజుద్దీన్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లోశుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతపురం నగరంలో రోడ్డు విస్తరణ పనులు జరిగిన సమయంలో లలిత కళాపరిషత్తు సమీపాన దేవుళ్ళ విగ్రహాలను, మసీదులను తొలగింప చేయడానికి అనంత వెంకట్రామిరెడ్డి కుట్ర చేస్తే బిజెపి ప్రభుత్వము నాయకులు నేను స్వయానా అడ్డుపడి నిలుపుదల చేయించి కాపాడమన్నారు. బిజెపి ప్రభుత్వం తో నే ముస్లిం మైనారిటీల అభివృద్ధి జరిగిందన్నారు. ఏనాడైనా ముస్లింలకు రంజాన్ తోఫా సరుకులు పంపిణీ చేశారా అని అనంత వెంకట్రాంరెడ్డిని ఘాటుగా ప్రశ్నించారు. స్వయానా నేను రంజాన్ తో పేద మైనారిటీలకు పంపిణీ చేశానన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడింది బిజెపి ప్రభుత్వమే అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ నిధులతో అనంతపురం నగరంలో అభివృద్ధి పనులు జరిగితే వైసీపీ ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేశామని చెప్పుకోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. ధర్మవరం నియోజవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ పోటీ చేయడం ధర్మవరం ప్రజల అదృష్టం అన్నారు. ధర్మవరం నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అని వర్గాల ప్రజలు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ కు ఓటు వేసి గెలిపిస్తే ధర్మవరం నియోజకవర్గ రూపురేఖలే మారుస్తారని నమస్కరించి విజ్ఞప్తి చేశారు.



## సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆకర్షితులై వైసీపీలోకి చేరిక



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని నిరుపే దలకు సీఎం జగనన్న అందిస్తున్న సంక్షేమం అభివృద్ధికి ఆకర్షి తులమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నామని కదిరి రూరల్ మండలం చౌటతాండ పంచాయతీలోని టిడిపికి చెందిన పలువురు తెలిపారు. శుక్రవారం సర్పంచ్ భూక్య లక్ష్మీదేవి శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో యుగంధర్ నాయక్, భాస్కర్ నాయక్, మధు నాయక్, చిన్న నారాయణస్వామి నాయక్, వార్డ్ మెంబర్ శ్రీనివాసులు నాయక్, రవీంద్ర నాయక్, కృష్ణ నాయక్, నరేష్ నాయక్, నాగ నాయక్, రాములు నాయక్, శంకర్ నాయక్ తదితర లు వైయస్సార్సీపి తీర్థం పుచ్చుకున్నారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ తనయుడు బిఎస్ అఖిల్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షే మ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలకు అంది స్తున్న పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలని కోరుతున్నారన్నారు. అదేవిధంగా బి.ఎస్ మక్బూల్ ని అత్యధిక మెజారిటీతో గెలిపిం చడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ నరసిం హులు నాయక్, వార్డ్ మెంబర్ శ్రీరాములు నాయక్, పంచాయతీ కన్వీనర్ భీముడు నాయక్, నారాయణ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, భాస్కర్ నాయక్, చంద్ర నాయక్, రవి నాయక్, ప్రతాప్ నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని మరోసారి గెలిపించండి

**– సీఎంగా జగన్మో హన్ రెడ్డి ఉంటేనే అభివృద్ధి సాధ్యం**

**– వైసీపీ యువనేత టిడి కృష్ణ సుమన్ రెడ్డి.**



నల్లమాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కుల, మత, ప్రాంత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ సుపరిపాలన అందించారని వైఎస్ఆర్సిపి నాయకులు టిడి కృష్ణ సుమంత్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా, పుట్టపర్తి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని, హిందూపురం ఎంపీగా శాంతమ్మని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలకు సూచించారు. నల్లమాడ మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో కృష్ణ సుమన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందించిందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తే అవినీతి రహిత పరి పాలన అందించి సంక్షే మ పథకాలు మరిన్ని మీ ఇంటి ముంగిటకే అందజేస్తామని ఆయన తెలియజే శారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సారథ్యంలో పుట్టపర్తి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గ అభివృద్ధిలో పరుగులు పెడుతోందని, ఆ అభివృద్ధి కొనసాగా లంటే ఎమ్మెల్యేగా శ్రీధర్ రెడ్డి మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వైసీపీ తరఫున ఎంపీ అభ్య ర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళను శాంత మ్మను అధిష్టానం టికెట్ కేటాయించిందని, అందుకు వారిద్దరిని గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు. వైసీపీ అభ్యర్థులు గెలిపిస్తే మండలంలో మరికొన్ని చోట్ల తాగునీటి శుద్ధ జల యూనిట్లను ఏర్పాటు చేసి ప్రజలకు మంచి నీటి సౌకర్యం కలిగిస్తానన్నారు. తన వంతు సహాయంగా పేదల కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. ఆయన వెంట పలు వురు కార్యకర్తలు ఉన్నారు.

## తెలుగుదేశం కంచుకోటను బద్దలు కొట్టలేరు..

**– టిడిపి తోనే బీసీలకు రాజకీయ ఎదుగుదల – చేనేతలు టిడిపి వెంటే – మాజీ మున్సిపల్ చైర్మన్ పామిశెట్టి శేఖర్**



హిందూపురం మేజర్ న్యూస్:– హిందూపురంలో బడుగు బలహీన సామాజిక వర్గాలకు అండగా ఉంటూ అన్ని విధాల అభివృద్ధి కృషిచేసిన తెలుగుదేశం పార్టీకి చేనేతలో ఎల్లవేళలా అండగా ఉండి తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి కృషి చేస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ పామిశెట్టి శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు తన సొంత నివాసంలో సూర్యతో ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలకు అనుగుణంగా అప్పటినుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీకి చేనేతలు అండగా ఉన్నామన్నారు. హిందూపురం తెలుగుదేశం పార్టీ కంచుకోటని బద్దలు కొట్టడం ఎవరివల్లా సాధ్యం కాదని కాలేదని ఎంతోమంది హేమాహేమిలే పోటమిపాలై వెలుదురిగారని ఆయన తెలిపారు. హిందూపురం నియోజకవర్గం నుండి బీసీ వర్గాలకు చెందిన పామిశెట్టి రంగనాయకులు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒక్కసారి బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఎంపీ అభ్యర్థిగా మిమ్ములకు ఇష్టపకు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం అంబిక లక్ష్మీనారాయణ కుఅనంతపురం ఎంపీ స్థానానికి అవకాశం కల్పించారు అదేవిధంగా 1995లో నాకు తెలుగుదేశం పార్టీ డిస్టిక్ వైస్ చైర్మన్ గా, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాయలసీమ ఎన్నికల ఇన్చార్జిగా, 2007లో మున్సిపల్ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందని అలాంటి ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు. అధినాయకుడు చంద్రబాబు నాయుడు రాజకీయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బీసీలకు పెద్దపీట వేసి రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ఇంత అభివృద్ధి చెందిందంటే తెలుగుదేశం వల్లనే సాధ్యమన్నారు.నందమూరి బాలకృష్ణ హిందూపురం అభివృద్ధి దేంగా ఎల్లవేళలా కృషి చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజల నాడిని కనుగొని వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆయన సొంత నిధులతో హిందూపురం ఆసుపత్రి కి ఆధునిక పరికరాలను అందించి ఉన్నతమైన వైద్య చికిత్సలు అందిస్తున్నారు.అదేవిధంగా అన్నా క్యాంటీన్ రెండు రూపాయలకు నిరుపేదలకు భోజనం వసతులు కనిపిస్తున్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య రథం ఏర్పాటుచేసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారు. హిందూపురానికి తాగునీరు అందించిన ఘనత బాలకృష్ణకి దక్కుతుంది. ప్రతి పల్లెలోనే వాటర్ ప్లాంట్ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన ఎంత బిజీగా ఉన్నా హిందూపురం ప్రజల బాగు కోసం నిరంతరం కృషి చేస్తూ ఆయన వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు ను స్థానికంగా నియమించి నియోజకవర్గం లో ఎక్కడ ఎవరికి ఎలాంటి అవసరం ఉన్న వెంటనే స్పందించి వారి ద్వారా సమస్యకు పరిష్కారం చేస్తున్నారన్నారు. అందువల్ల అన్ని వర్గాల ప్రజలు ఆయన వెంట ఉంటూ ఈసారి అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన పేర్కొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలి

**శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా పని చేద్దాం**
**- డిఎస్పీ బాజీ జాన్ సైదా**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఈ నెల 13న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు, చేపట్టవలసిన భద్రతా చర్యల గురించి శుక్రవారం పెనుగొండ డి.ఎస్పీ బాజీ జాన్ సైద తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపిఎస్ ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, విధుల గురించి శుక్రవారం ఎస్ డి పి ఓ కార్యాలయంలో పెనుగొండ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న సిఐలు, ఎస్సైలు, రూట్ ఆఫీసర్స్ సెక్టార్ అధికారులతో ఎన్నికల విధులపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలు, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు, ఎన్నికలు ప్రశాంతంగా, సాఫీగా సాగేలా అనుసరించాల్సిన విధానాల పై తెలియజేశారు. భద్రతా మరియు బందోబస్తే గురించి, కేంద్ర సాయుధ పోలీసు బలగాల అవసరం, మోహరింపు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ, ఓటర్లులను ప్రలోభాలకు గురిచేసే అక్రమ మద్యం, డబ్బులు మరియు ఇతర వస్తువులు కట్టడి, వాహనాల తనిఖీలు, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రత సంబంధిత అంశాల గురించి డిఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

### ఘంటసాల 101 పాటల

# స్వరనీరాజనం ప్రోమో ఆవిష్కరణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతనగరంలో ఈనెల 19న ఘంటసాల 101 పాటల స్వరనీరాజనం కార్యక్రమం ప్రోమో, ఆహ్వాన పత్రిక ను శుక్రవారం ఎనిమిది సిని సంగీత కళా సంఘాలు కలిసి ఏర్పడిన అనంత నగర సినీ సంగీత సాంస్కృతిక సమ్మిళిత కళా సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లలిత కల పరిషత్ సెక్రెటరీ పద్మజ, కళా సంస్థ అధ్యక్షులు జివి రామయ్య, కన్వీనర్ యు బాలమురళీకృష్ణ, కార్యదర్శి సురేష్ బాబు, మహిళా కార్యదర్శి బృందా సుధాకర్, బి రామాంజిని మాట్లాడుతూ అనంతనగరంలో 50 మంది గాయని, గాయకులతో గాన గాంధర్వులు ఘంటసాల ఆలపించిన 101 పాటలతో 12 గంటల పాటు స్వర నీరాజనంను ఈనెల 19న లలిత కళాపరిషత్ లో అర్పించనున్నట్లు తెలిపారు. ఇది అనంత సినీ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టమని తెలిపారు. అనంత సినీ ప్రేక్షకులు, సంగీత అభిమాను, ఘంటసాల అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## 'అక్షయ తదియ' సందర్భంగా శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఉచిత పూజలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పురాతనమైన, ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మితమైన శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం "అక్షయ తదియ" ( అక్షయ తృతీయ) మహా పర్వదినమున భక్తులందరికీ ఉచితంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం 6గంటలకు అమ్మవారికి అభిషేకం 7గంటలకు స్వామి వారికి రుద్రాభిషేకం, అనంతరం 9గంటలకు మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం 6గంటలకు దేవాలయమునకు విచ్చేయు మహిళలచే లలిత సహస్ర నామ కుంకుమార్చన (లక్ష్మీ పూజ) చేయడం జరిగింది. అలాగే కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులందరికీ ఉచితంగా లక్ష్మి కుబేర యంత్ర డాలరు మరియు అమ్మవారి కుంకుమ ఇవ్వడం జరిగింది. రాత్రి 9గంటలకు మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# ఆకట్టుకున్న బసవ జయంతి ఉత్సవాలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బసవ జయంతి సందర్భంగా కనేకల్ మండల కేంద్రం ప్రభుత్వాసుపత్రి దగ్గర గల శ్రీ బసవన్న దేవాలయం నందు కనేకల్లు వీరశైవ లింగాయతుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయం దగ్గర చేరుకొని కలశాలు పట్టుకుని దేవాలయము నుండి వేదావతి హగిరి వరకు మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా వెళ్లి వేదవతి అగర నందు గంగపూజ నిర్వహించి కళాశాలతో గంగను గుడి వరకు తీసుకొచ్చారు. బసవేశ్వర వేషధారణలో స్వాములు తమ విద్యను ప్రదర్శించిన విధానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రతి ఏటా కనేకల్లు వీర శైవ లింగాయతుల సంగం సభ్యుల శ్రీ బసవేశ్వర స్వామికి పూజలు నిర్వహించి బసవ జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. శ్రీ బసవన్న స్వామికి గంగతో అభిషేకము నిర్వహించి అనంతరం పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలూరి మరియప్ప, మృత్యుంజయ స్వామి, మంజునాథ, నాగరాజు, మాల్యం, శరబన్న గౌడ, అశోక్, యువరాజు వీరశైవ లింగాయత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓటేయండి

**- వైఎస్ఆర్సిపి నాయకులు ఇస్మాయిల్ సాదత్ అలీఖాన్**



తనకల్లు, మేజర్ న్యూస్ : ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా జన్మమోహన్ రెడ్డి అని చేయాలని, రాష్ట్ర అభివృద్ధి మరింత మెరుగు పడుతుందని వైఎస్ఆర్సిపి మాజీ సమన్వయకర్త ఇస్మా యిల్, సాధత్ అలీ ఖాన్ లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ముందుగా ఇస్మాయిల్, సాదత్ అలీఖాన్, ఎంజి.రెడ్డి, గ్రామస్తులు నాయకులు పెద్ద ఎత్తున పూలమాల డప్పు లతో ఘన స్వాగతం పలికారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగు తూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎంపీ అభ్యర్థి శాంతమ్మను ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ను అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఓట్లను కోరారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్త ఎంజిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికి వచ్చాయ న్నారు. జగనన్న అంటే మన నమ్మకం జగనన్న భవిష్యత్తు అని పిలుపు నిచ్చారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో పథకాల లబ్ధిదారులంటే జన్మభూమి కమిటీ మధ్య వర్తుల ద్వారా పెంచాలి ఇస్తేనే పథకాలు వచ్చేవని కానీ ఇప్పుడు అలాం టిది లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి పథకాలు వస్తున్నాయని అన్నా రు. జగనన్న ప్రభుత్వం లో గుర్తులు చేసే వారికి మహిళా సంఘాలకు విద్యార్థులకు వృద్ధు లకు ఇలా అందరికీ అన్ని వర్గాల అన్ని మతాల వారికి కులాల వారికి లబ్ధి చేకూరిందని అన్నారు. గ్రామాల లో మౌలిక సదు పాయాలు కల్పించాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అందుకే మీరందరూ మీ అమూల్యమైన ఓట్లను మంచి చేసే జగనన్నకే ఓటు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి కొక్కంటి శ్రీనివా సులు నాయుడు, బైక్ భాస్కర్ రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మి, అశోక్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి సంజీవరెడ్డి శ్రీకం టరెడ్డి, గణేష్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, చిదా నంద రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, జంగం రెడ్డి, రాందేశాయి, లక్ష్మయ్య, కలాం, ప్రకాష్, హరినాథ్, నిజాం, తబ్రోజ్, ముస్తఫా , రహంతుల్లా, రెడ్డి పీరా, వినోద్ కుమార్ సమర సింహారెడ్డి, హరినాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి శంకర్ రెడ్డి, ఎస్సీ సెల్ శ్రీనివాసులు, వార్డు మెంబర్ బాబ్జాన్, డీలర్ నరసింహులు, ఆనంద రెడ్డి మాజీ ఎంపిటిసి ఆదినా రాయణ, సుధాకర వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆకర్షితులై వైసీపీలోకి చేరిక

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని నిరుపే దలకు సీఎం జగనన్న అందిస్తున్న సంక్షేమం అభివృద్ధికి ఆకర్షి తులమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నామని కదిరి రూరల్ మండలం చౌటతాండ పంచా యతీలో ని టిడిపికి చెందిన పలువురు తెలిపా రు. శుక్రవారం సర్పంచ్ భూక్య లక్ష్మీదేవి శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో యుగంధర్ నాయక్, భాస్కర్ నాయక్, మధు నాయక్, చిన్న నారాయణస్వామి నాయక్, వార్డ్ మెంబర్ శ్రీనివాసులు నాయక్, రవీంద్ర నాయక్, కృష్ణ నాయక్, నరేష్ నాయక్, నాగ నాయక్, రాములు నాయక్, శంకర్ నాయక్ తదితర లు వైయస్సార్సీపి తీర్థం పుచ్చుకున్నారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ తనయుడు బిఎస్ అఖిల్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. సంక్షే మ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలకు అంది స్తున్న పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలని కోరుతున్నారన్నారు. అదేవిధంగా బి.ఎస్ మక్బూల్ ని అత్య ధిక మెజారిటీతో గెలిపిం చడానికి మా వంతు కృషి చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ నరసిం హులు నాయక్, వార్డ్ మెంబర్ శ్రీరాములు నాయక్, పంచాయతీ కన్వీనర్ భీముడు నాయక్, నారాయణ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, భాస్కర్ నాయక్, చంద్ర నాయక్, రవినాయక్, ప్రతాప్నాయక్ పాల్గొన్నారు.





## బెలుగుప్ప గ్రామంలో
# బిఎస్ఎఫ్ పోలీసుల కవాతు

**ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి - ఎస్సై శివ**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బెలుగుప్ప టౌన్లో శుక్రవారం పోలీసులచే ఫ్లాగ్ మార్చ్(క వాతు) నిర్వహించారు. ఈ కార్యక్రమం బెలుగుప్ప ఎస్ఐ శివ, ప్రధాన రహదారులలో ముఖ్యమైన కాలనీలో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వయంగా వినియోగించేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బిఎస్ఎఫ్ దళాలు పాల్గొన్నారు.

## కొట్టువారిపల్లిలో ఎంపీపీ, వైసీపీ నాయకుల ప్రచారం

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొట్టువారిపల్లి లో వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. శుక్రవా రం మండలంలోని కొట్టువారిపల్లి లో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, స్థానిక వైఎస్ ఆర్సిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. వైసిపి శ్రేణులు స్వాగతం పలి కారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగ నన్న చేపట్టిన నవర త్నాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రతి గడపకు, కుల మతాలకు, పార్టీలు కు అతీతంగా సంక్షేమ పథకాలు అందిం చారన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకోవా లని అలాగే పుట్టపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిం చుకోవాలని ఆయన ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి, రైతు సంఘం నాయకులు గుమ్మల ధర్మారెడ్డి, సర్పంచ్ ఆదినారా యణ, వైఎస్ఆర్ సీపీ నాయకులు అమ ర్నాథ్ రెడ్డి, కొండారెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామ్ రెడ్డి, జయరాం రెడ్డి, రమణ, శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, ప్రభాకర్, లక్ష్మీనారా యణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల
# సహకారం అవసరం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**



ఎన్నికల నిర్వహణలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాధారణ ఎన్నికలకు సంబంధించి చివరి 72 గంటల ప్రోటోకాల్ పై జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో భాగంగా చివరి 72 గంటల ప్రోటోకాల్ శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి మొదలవుతుందన్నారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం చాలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, చివరి 72 గంటల ప్రోటోకాల్ పై అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన ఉండాలన్నారు. అన్ని విషయాలపై స్పష్టత ఉండటం వల్ల వచ్చే మూడు రోజులపాటు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగిపోతుందని, ఇందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారాన్ని అందించాలన్నారు. రాబోయే రోజుల్లో కలెక్టరేట్లో లైజనింగ్ సెల్ పెడతామని, అక్కడికి వచ్చి ఏ విషయంపైనైనా తెలియజేయవచ్చని, వెంటనే సమస్యకు పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలను నిర్వహిస్తే మీ గ్రామాల్లో ఏ పండుగ జరిగినా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఇద్దరు వస్తారని, ఆ గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కూడా చేయడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారులతోపాటు ప్రజలు, రాజకీయ పార్టీలు కూడా బాధ్యతలతో ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఇప్పటివరకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్ని రకాల సహకారాలు అందించారని, ప్రశాంతంగా, శాంతియుతంగా, గొడవలు లేని ఎన్నికలను నిర్వహిం చేందుకు అవసరమైన సహకారం అందించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్నికల కోసం క్రిటికల్, ఇంతకుముందు గొడవలు, నేరాలు జరిగిన పోలింగ్ కేంద్రాలలో సీఏపీఎఫ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తున్నామని, ఇంతకుముందు జరిగిన ఎన్నికల కంటే ఇప్పుడు ఎక్కువ మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఎక్కడైనా గొడవలు జరిగినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి చివరి 72 గంటల ప్రోటోకాల్ పై పూర్తి వివరాలను నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ వివరించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డీఎస్పీ ప్రతాప్ కుమార్, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా టిడిపి, జనసేన ప్రచార ర్యాలీ..

**శ్రేణుల్లో జోష్ నింపిన జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికలకు ప్రచార గడువు ముగుస్తుండడంతో శుక్రవారం సాయంత్రం టిడిపి జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార ర్యాలీ అట్టహాసంగా సాగింది. జనసేన జిల్లా అధ్యక్షులు స్థానిక అంబేద్కర్ ( రాంనగర్) ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ప్రచార వాహనం ఎక్కారు. జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలకు అభివాదం చేశారు. దగ్గుపాటి ప్రసాద్, టీసీ వరుణ్ కలిసి ప్రచారం చేయడంతో జనసేన శ్రేణుల్లో మరింత జోష్ కనిపించింది. జై జనసేన జై టిడిపి నినాదాలతో హోరెత్తించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి జనసేన కార్యకర్త కృషి చేయాలని సూచించారు.